RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -7 పేజీలు - 08 వెల - 04/- శనివారం13 డిసెంబర్ 2025

## ఒక విజన్‌తో ముందుకెళ్తూ..

# అద్భుతాలు సాధిస్తున్నాం

### కాగ్నిజెంట్ విశాఖ క్యాంపస్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

**విజన్‌తో ముందుకెళు తున్నాం..అద్భుతాలు సాధిస్తున్నాం**

**అద్భుత ఐటి నగరంగా విశాఖ అభివృద్ధికి కృషి**

**గూగుల్ తదితర కంపెనీల రాకతో మారుతున్న ముఖచిత్రం**







విశాఖపట్టణం**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**
ఒక విజన్‌తో ముందుకెళ్తూ.. అద్భుతాలు సాధిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ఐటీ మంత్రి లోకేశ్, ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. కాగ్నిజెంట్, సత్వా సంస్థతో పాటు మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి విశాఖపట్నం కేంద్రంగా మారబోతోందని చెప్పారు. ఎకనమిక్ రీజియన్ కింద నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. కాగ్నిజెంట్‌కు భారత్‌లో ఐదు సెంటర్లు చెన్నై, హైదరాబాద్, పుణె, బెంగళూరు, కోల్‌కతాలో ఉన్నాయి. హెల్త్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల్లో ముందున్నారు. భారత్ నుంచే 2,41,500 మంది కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారు. వీరిలో దాదాపు 80 శాతం మంది భారతీయులే. సంస్థ చీఫ్ కూడా మన దేశానికి చెందిన వ్యక్తే. మిగతా 2లో...

## డిజిటల్ పద్ధతిలో

# ‘జనాభా లెక్కింపు’

**జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్... అదే సమయంలో కులగణన కూడా!**

**2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

**రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ**

**దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన**

**జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం**

**స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు సెల్ఫ్-ఎన్యూమరేషన్ అవకాశం**





**డిసెంబర్ 12 ఆంధ్ర ప్రగతి**
దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద పరిపాలనాపరమైన ప్రక్రియ, జనాభా లెక్కలు-2027కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న ఈ బృహత్ కార్యక్రమానికి రూ. 11,718.24 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ జనగణనలో జనాభాతో పాటు కులాల వారీగా వివరాలను కూడా సేకరించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి దశలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో ‘మిగతా 2లో...

## విమాన టికెట్ ధరలపై

# నియంత్రణ అసాధ్యం

**నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 12 :** విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల మిగతా 2లో...

## 10 మంది

## లోయలో పడ్డ బస్సు..

# దుర్మరణం

**అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం**

**చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు**

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**





అల్లూరిజిల్లా,**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**
అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లిమిగతా 2లో...



## అంధుల మహిళా

## క్రికెటర్లకు పవన్

# అభినందనలు

**ఒక్కో క్రీడాకారిణికి రూ.5 లక్షల చెక్ అందజేత**

**క్రికెటర్ల సౌకర్యాలపై సీఎంలకు లేఖ రాస్తానని హామీ**

**కెప్టెన్ దీపిక గ్రామ సమస్యపై అధికారులకు తక్షణ ఆదేశాలు**

అమరావతి**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**
ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు.విశ్వవిజేతలుగా నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్,మిగతా 2లో...

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త

# సుబ్రమణియన్ భేటీ

### మర్యాదపూర్వకంగానే కలిసినట్లు సమాచారం

హైదరాబాద్,**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ ఆర్థికవేత్త, భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్ సుబ్రమణియన్ కలిశారు. జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. అయితే వీరి భేటీలో ఇటీవలి ఫ్యూచర్ సిటీ, పెట్టుబడులు తదితర అంశాలు చర్చకు వచ్చి ఉంటాయని భావిస్తున్నారు. ఇదిలావుంటే శనివారం నగరంలో జరగబోయే ’మెస్సీ గోట్ ఇండియా టూర్’ అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు మిగతా 2లో...



## ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై బాబు ఏరియల్ సర్వే

### అధికారులో పనుల ప్రగతిపై ఆరా

విశాఖపట్టణం,**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి)**ఉత్తరాంధ్రలో నిర్మితమవుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం హెలికాప్టర్ ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాల్ని ఆయన పరిశీలించారు. అలాగే విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌లో జరుగుతున్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో మాట్లాడిమిగతా



## వెలిగొండ పూర్తి కాకుండానే

# జాతికి అంకితం

### జగన్ నిర్వాకానికి ఇది పరాకాష్ట

**రైతులతో కలిస ప్రాజెక్టు పనులను పరిశీలన**

**పరిస్థితిని రైతులకు వివరించిన మంత్రి నిమ్మల**



2లో.

# డిజిటల్ పద్ధతిలో 'జనాభా లెక్కింపు'

(మొదటి పేజి తరువాయి)

ఇళ్ల జాబితా, గృహ గణన' చేపడతారు. ఇక రెండో దశలో అసలైన 'జనాభా లెక్కింపు' కార్యక్రమాన్ని 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. అయితే, లడఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం జనాభా లెక్కింపును 2026 సెప్టెంబర్‌లోనే పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 30 లక్షల మంది ఫీల్డ్ సిబ్బంది పాల్గొననున్నారు.

**తొలి డిజిటల్ సెన్సస్... అనేక కొత్త ఫీచర్లు**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇది 8వ జనాభా గణన కాగా, మొత్తంగా 16వది. ఈసారి దీనిని పూర్తిస్థాయిలో సాంకేతికతను జోడించి డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నారు. డేటా సేకరణ కోసం ప్రత్యేకంగా మొబైల్ అప్లికేషన్‌ను (ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్లలో) వినియోగిస్తారు. మొత్తం ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 'సెన్సస్ మేనేజ్‌మెంట్ మానిటరింగ్ సిస్టమ్ ' పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనిని రియల్ టైంలో సమీక్షించే వీలుంటుంది. ఈసారి ప్రజలకు 'సెల్ఫ్-ఎన్యూమరేషన్' పేరుతో స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. దీంతో పాటు, అత్యంత ముఖ్యమైన అంశం కులగణన. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ 2025 ఏప్రిల్ 30న తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ జనాభా గణనలో కులాల వారీగా వివరాలను కూడా ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. రెండో దశలో జనాభా లెక్కింపుతో పాటే ఈ ప్రక్రియ జరగనుంది.

**అమలు, ప్రయోజనాలు:**ఎప్పటిలాగే, ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఇతర సిబ్బంది ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తారు. తమ సాధారణ విధులతో పాటు అదనంగా ఈ పని చేస్తున్నందున వారికి ప్రత్యేక గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ డిజిటల్ ప్రక్రియ వల్ల డేటా నాణ్యత పెరగడమే కాకుండా, ఫలితాలు అత్యంత వేగంగా అందుబాటులోకి వస్తాయి. 'సెన్సస్-యాజ్-ఎ-సర్వీస్ విధానంలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు అవసరమైన డేటాను సులభంగా, వేగంగా, యంత్రాలు చదవగలిగే ఫార్మాట్‌లో అందిస్తారు. ఇది విధాన రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ బృహత్ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివిధ సాంకేతిక పనుల కోసం స్థానిక స్థాయిలో సుమారు 18,600 మందిని 550 రోజుల పాటు నియమించుకోనున్నారు. దీని ద్వారా దాదాపు 1.02 కోట్ల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ డిజిటల్ ప్రక్రియలో పాల్గొనడం వల్ల సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలు కూడా పెరుగుతాయి. గ్రామ, వార్డు స్థాయి వరకు సూక్ష్మస్థాయిలో డేటాను అందుబాటులో ఉంచడం ఈ సెన్సస్ ముఖ్య ఉద్దేశం.

# ఒక విజన్‌తో ముందుకెళ్తూ..

(మొదటి పేజి తరువాయి)

. అదీ మన భారతీయుల శక్తి. ఒకవైపు సముద్రం, మరోవైపు కొండలతో అందంగా ఉండే ప్రాంతం విశాఖపట్నం. త్వరలో ఇక్కడికి మెట్రో కూడా వస్తుంది. అన్ని విధాలుగా అనుకూలమైన నగరమిది. ఒక విజన్‌తో ముందు కెళ్తున్నాం.. అద్భుతాలు సాధిస్తున్నాం అని చంద్రబాబు అన్నారు. కాగ్నిజెంట్ పెట్టుబడులతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఐటీ సంస్థల పెట్టుబడులతో విశాఖకు మరింత వెలుగు వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. రాయితీ ప్యాకేజీపై నిన్నటి మంత్రివర్గంలో కూడా చర్చించాం. మౌలిక సదుపాయాల కల్పనలో ఒక అడుగు ముందున్నాం. రియల్‌టైమ్‌లో కార్యకలాపాలు ప్రారంభం కావడమే మాకు కావాల్సింది. గత 18 నెలల నుంచి అనేక సంస్థలు పెట్టుబడులకు ముందుకొచ్చాయి. వాటికి వెంటనే భూ కేటాయింపులు జరగుతున్నాయి. జాప్యం లేకుండా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నాం. విజనరీ సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం అదృష్టం'అని లోకేశ్ అన్నారు. విశాఖలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. దాదాపు 8,000 మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో క్యాంపస్ నిర్మాణం జరుగనుంది. మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో 2033 నాటికి 3 దశల్లో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ పూర్తి కానుంది. 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది కాగ్నిజెంట్. అప్పటి వరకు అద్దె కార్యాలయంలో కార్యకాలపాలను ఆ సంస్థ కొనసాగించనుంది. ప్రధానంగా ఏఐ, మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై కాగ్నిజెంట్ దృష్టి సారించింది. కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ సంస్థలకు కూడా విశాఖలో క్యాంపస్‌ల ఏర్పాటుకు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, విశాఖ ఎంపీ భరత్, కాగ్నిజెంట్ సీఈవో రవి కుమార్ పాల్గొన్నారు. త్వరలోనే విశాఖ నుంచి టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్ ఇండియా, ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్ఫ్ టెక్నోసాఫ్ట్, ఏసీఎన్ హెల్త్ కేర్ ఆర్సీఎం సర్వీసెస్, నాన్రెల్ టెక్నాలజీస్ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నాయి. సంస్థల ద్వారా రాష్ట్రానికి రూ. 3,740 కోట్ల పెట్టుబడులు, దాదాపు 41,700 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. గూగుల్ రాకతో ఇప్పటికే డేటా సిటీగా విశాఖ ఎదుగుతోంది. కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి సంస్థలు ప్రారంభించడంతో విశాఖ వైపు ప్రముఖ ఐటీ కంపెనీల చూపు పడింది. ప్రస్తుతం విశాఖలో 150కి పైగా టెక్ కంపెనీల కార్యకలాపాలు సాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ నిపుణులకు విస్తృతంగా అవకాశాలు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 18 నెలల్లో ఒక్క విశాఖలోనే రూ.1.34 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు వచ్చాయి.

# లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం

(మొదటి పేజి తరువాయి)

వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధితులకు అండగా సిపిఎం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని స్థానిక నాయకత్వాన్ని, కార్యకర్తలను కోరారు. ప్రభుత్వం తక్షణం సహాయం అందించి క్షతగాత్రులను, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అల్లూరి జిల్లా బస్సు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరమని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులు, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియా పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి ఇస్తున్నామని తెలిపారు. ఈ దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని వివరించారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ కోరారు. బస్సు ప్రమాదంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ బస్సు లోయలోపడి ప్రయాణికులు దుర్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బస్సు లోయలో పడిన దుర్ఘటనలో 10 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి చింతిస్తున్నానని తెలిపారు పవన్ కల్యాణ్. ప్రమాదంపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో బస్సు.. లోయలో పడి పలువురు యాత్రికులు మృతిచెందడం చాలా బాధాకరమని తెలిపారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఉప్పల్ స్టేడియంలో నేడు సాయంత్రం మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ మ్యాచ్

**మ్యాచ్‌కు ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడి**

**మ్యాచ్ కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు**

**టిక్కెట్లు ఉన్నవారు మాత్రమే మ్యాచ్‌కు రావాలని సూచన**

హైదరాబాద్,**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి)**




హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో నేడు రాత్రి 7 గంటలకు జరగనున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌లో గ్లోబల్ సాకర్ లెజెండ్ లియోనెల్ మెస్సీతో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ ఫుట్‌బాల్ మ్యాచ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. 'మెస్సీ గోట్ ఇండియా' టూర్‌లో భాగంగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌ల కోసం 2,500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ వెల్లడించారు. టిక్కెట్లు కలిగిన వారు మాత్రమే మ్యాచ్‌కు హాజరుకావాలని సూచించారు. స్టేడియం పరిసర ప్రాంతాల్లో 34 చోట్ల పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మెస్సీ రేపు సాయంత్రం 4 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటాడు. అక్కడి నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, అక్కడి నుంచి ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలను ఖరారు చేశారు. రేపు రాత్రి మెస్సీ ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే బస చేయనున్నాడు.

## 15న సిఎం రేవంత్ చేతుల మీదుగా బాలు విగ్రహావిష్కరణ

హైదరాబాద్,**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాన గంధర్వుడు, పద్మవిభూషణ్ డా.ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణకు ముహూర్తం కుదరింది. ఈనెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు, కార్యదర్శి బి.ఎస్.కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. బాలు విగ్రహాన్ని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఎంపీ డా.మల్లురవి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు బాలు నివాళిగా పాడుతా తీయగా సినీ సంగీత స్వర నీరాజనం ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, నేపథ్య గాయకులు, బాలు కుటుంబ సభ్యులు పాల్గొంటారన్నారు. వేడుకలో హాజరు కావాలనుకునే సంగీత ప్రియులు, కళాప్రియులకు ఎంట్రీ పాసుల కోసం ఈనెల 14న సాయంత్రం 3 గంటల నుంచి రవీంద్రభారతిలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు.



# అంధుల మహిళా క్రికెటర్లకు పవన్ అభినందనలు

(మొదటి పేజి తరువాయి)

ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు.

ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

## విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

(మొదటి పేజి తరువాయి)

డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ ఈ సందర్భంగా ప్రస్తావించారు. కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభ సమయంలోనూ టికెట్ ధరలను నియంత్రించిన సంగతిని పార్లమెంట్‌కు తెలియజేశారు. ఈశాన్య, దక్షిణాదిలోని 25 రూట్లలో టికెట్ల ధరలను స్థిరంగా ఉంచేందుకు 'ఫేర్ సే ఫుర్సత్' స్కీమ్‌ను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఏవియేషన్ ఎకోసిస్టమ్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో ప్రభుత్వం చూడాల్సి ఉంటుందని, అంతే తప్ప కేవలం ఛార్జీలపై పరిమితి ఒక్కటే పరిష్కారం కాదని చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే దేశంలో విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

# వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం



ఒంగోలు,**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**జగన్ వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే నాటికి ఇంకా రూ.4వేల కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే, పూర్తి చేసినట్టు జాతికి అంకితం చేసి దగా, మోసానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్ అయ్యారని అన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా.. జగన్ విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రాధాన్యత ప్రాజెక్టుగా గుర్తించి పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ లైనింగ్ పనులను రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. టన్నెల్‌లో 18 కి.మీ ప్రయాణించి క్లిష్టమైన లైనింగ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం మంత్రి రామానాయుడు మీడియాతో మాట్లాడారు.'వెలిగొండ ప్రాజెక్టులో జగన్ చేసిన తప్పిదాలు, దగా, మోసం, జిల్లా రైతులకు తెలియాలనే.. రైతులతో కలసి సమీక్ష నిర్వహించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెడ్ రెగ్యులేటర్‌లో 2,200 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు, 18 నెలల్లోనే టన్నెల్‌లో క్లిష్టమైన 3 కి.మీ లైనింగ్ పనులు పూర్తి చేశాం. ప్రస్తుతం 4 గ్యాంట్రీలతో రోజుకు 12 మీటర్ల లైనింగ్ పనులు చేస్తుండగా, గ్యాంట్రీల సంఖ్య పెంచి లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం. ఫీడర్ కెనాల్‌లో 45వేల క్యూబిక్ మీటర్ల హార్డ్ రాక్ పనులు చేయాల్సి ఉండగా.. ఇప్పటికే 28వేల క్యూబిక్ మీటర్ల పనులు పూర్తి చేశాం. ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం రూ.456 కోట్లతో టెండర్లు పూర్తి చేశాం. ఈ డిసెంబర్‌లోనే పనులు మొదలు పెట్టి, సీజన్ వచ్చేలోపు పూర్తి చేయాలని ఏజెన్సీని ఆదేశించాం. తీగలేరు కెనాల్‌కు సంబంధించి 600మీటర్ల టన్నెల్ లైనింగ్ చేసి, గేట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నల్లమల సాగర్ ముంపుతో 9.6 కి.మీ పర్మినెంట్ డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టాం. మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు పూడ్చి, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను పూర్తి చేసి, లైనింగ్ పనులు చేస్తున్నాం.

## ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై బాబు ఏరియల్ సర్వే

(మొదటి పేజి తరువాయి)

ఆరా తీశారు. ఇక భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్‌పూర్ – విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టులపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలకు సంబంధించి వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణాలను హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో కీలకమైన ప్రాజెక్టుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, రాయ్‌పూర్ – విశాఖ జాతీయ రహదారి, తీర ప్రాంతంలోని రహదారులు, కనెక్టివిటీ ప్రాజెక్టుల గురించి అధికారులతో చర్చించారు. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర సీఎస్ విజయానంద్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఏఎస్ఆర్, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీఈఆర్ మాస్టర్ ఎ÷-లాన్ అజెండాపై సమావేశంలో చర్చించారు.

## సిఎం రేవంత్‌తో ఆర్థికవేత్త సుబ్రమణియన్ భేటీ

(మొదటి పేజి తరువాయి)

ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్టు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఎంపీ బైరెడ్డి శబరి ఇంట్లో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రితో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా డిసెంబర్ 12:**
ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి నివాసంలో శుక్రవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంకు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, యూనియన్ రాష్ట్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర టీడీపీ, ఇతర పార్టీల పార్లమెంట్ సభ్యులు పి.సి. గడ్డిగౌడర్, విశ్వేశ్వర హెగ్డే కాగేరి, ఆదిత్య ప్రసాద్, ఉజ్వల్ దేవరావ్ నికమ్, దార్జీ షేరింగ్ లెప్చా, వినోద్‌భాయ్ చావ్డాలతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బ్రేక్‌ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించారు. కేంద్ర మంత్రులు, సహచర పార్లమెంట్ సభ్యులతో నా ఆహ్వానం మేరకు నా ఇంట్లో బ్రేక్ ఫాస్ట్ ఇంటరాక్షన్ నిర్వహించే అవకాశం రావడం నా భాగ్యంగా భావిస్తున్నానని, నా ఆహ్వానం స్వీకరించి బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌కి విచ్చేసిన కేంద్ర మంత్రులు, తోటి పార్లమెంట్ సభ్యులకు, ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత తప్పనిసరి.

### -ప్రతి అర్జీపై క్రమబద్ధమైన ఫాలోఅప్ చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలి.

### -ఆ దిశగా అధికారులు కృషి చేయాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబరు 12:**
జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుతున్న ప్రజా విజ్ఞప్తులను నిర్ణీత గడువులో నాణ్యతతో పరిష్కరించడం తప్పనిసరి... అని ఆ దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సెల్ లో పిజిఆర్ఎస్ బృంద అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే ప్రతి విజ్ఞప్తిని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, సంబంధిత సమస్యకు సంబంధించిన పరిష్కారం అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో ఉండాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ప్రజల సంతృప్తి స్థాయి 82.27 శాతంగా నమోదైందని, ఈ శాతాన్ని మరింతగా పెంచేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అర్జీల పరిష్కారంలో పారదర్శకత, వేగం మరియు నాణ్యతపై పర్యవేక్షణ వుండాలని స్పష్టం చేశారు. సమావేశంలో పిజిఆర్ఎస్ టీమ్ సభ్యులు గ్రీవెన్సుల స్వీకరణ, పరిష్కార విధానం, ఆడిట్ ప్రక్రియల వివరాలను కలెక్టర్‌కు సమర్పించగా, ఆమె వాటిని శ్రద్ధగా పరిశీలించి తగిన సూచనలు చేశారు. జిల్లాలో అర్జీల పరిష్కార విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు శాఖల మధ్య సమన్వయం కీలకమని పేర్కొన్నారు. అర్జీలను కేవలం మొక్కుబడి రీతిలో క్లోజ్ చేయడం కాకుండా, క్షేత్ర స్థాయిలో సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతర ఫాలోఅప్ చేయాలని టీమ్ సభ్యులకు ఆదేశించారు. ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా పరిష్కారాలు ఉండాలని, ఈ దిశగా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పిజిఆర్ఎస్ నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, పిజిఆర్ఎస్ టీమ్ సభ్యులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:**
అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న 1810 మినీ సెంటర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్ లగా మార్చాలని హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలని కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ శుక్రవారం సిఐటియు ఎఐటియుసి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ లు రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల పట్టణంలోని నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి సెంటర్ నుండి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జాతీయ రహదారిపై దాదాపు గంటసేపు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమాలకు సిఐటియు అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి ఎం నిర్మల సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం జిల్లా కార్యదర్శులు వి బాల వెంకట్ డి లక్ష్మణ్ వెంకట లింగం జిల్లా ఉపాధ్యక్షులు కే యం డి గౌస్ సీనియర్ నాయకులు తోట మద్దులు ఎఐటియుసి అంగన్వాడీ యూనియన్ నాయకురాలు జులేకాబి, వసుంధర, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య రాష్ట్ర నాయకులు రమేష్ శ్రీనివాసులు, నాగరాముడు సీతామహాలక్ష్మి ల నాయకత్వంలో ఈ ర్యాలీ ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వేతనాలు పెంచాలని రాష్ట్రంలో 46807 మినీ సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చినప్పటికీ వారికి ఇంతవరకు పెరిగిన వేతనాలు ఇవ్వలేదని ఆ వేతనాలు వెంటనే ఇవ్వాలని ఇంకా మిగిలిన 1810 మినీ సెంటర్లను క్వాలిఫికేషన్ లేదనే పేరుతో మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చెయ్యలేదు పదవ తరగతి పాసైన సెంటర్లను కూడా అప్ ది గ్రేట్ చేయలేదు అని వీటిని వెంటనే మెయిన్ సెంట్రల్ గా మార్చాలని గ్రాడ్యుయేట్ జీవో నెంబర్ 8కు సుప్రీంకోర్టు తిరుపతి ప్రకారం గైడెన్స్ రూపొందించాలని డిమాండ్ చేశారు హెల్పర్ల ప్రమోషన్లు రాజకీయ జోకాన్ని నివారించి అర్హులకు ప్రమోషన్లు ఇవ్వాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి సెంటర్లను విలీనం చేయాలనే ప్రభుత్వం నిర్ణయం అంగన్వాడి సెంటర్ లకు నష్టం చేస్తుందని అంగన్వాడీల సెంటర్లను కుదించే ప్రమాదం ఉంటుందని వెంటనే ఫ్రీ స్కూల్ విద్య విడిగా కొనసాగించాలని అంగన్వాడీ బలోపేతం కోసం ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని ఐసిడిఎస్ స్థాపన లక్ష్యానికి విరుద్ధంగా యాప్ పేరుతో పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు దూరం చేసే చర్యలు వ్యతిరేకించాలని ఐసిడిఎస్ కేంద్ర ప్రభుత్వం అరకురా నిధులు కేటాయించడం వల్ల మాతో మరణాలు శిశు మరణాలు తగ్గించడం చాలా మందకోడిగా సాగుతుందని పోషకాహారం తగినంతగా అందక ఇంకా గణనీయమైన శాతం లో పిల్లలు ఎదుగుదల లోపంతో తక్కువ బరువుతో ఉంటున్నారని నిధుల కొరత వలన లబ్ధిదారుల లిస్టును తగ్గించే ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని తగిన స్థాయిలో నిధులు పెంచాలని 2019 నుండి వేతనాలు పెరగనందు వల్ల అంగన్వాడీల వేతనాల సమస్య పరిష్కారం కోసం 2023 డిసెంబర్ 42 రోజుల్లో సమ్మె నిర్వహించినప్పుడు అప్పటి ప్రభుత్వం 2024 జులైలో వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీ అప్పుడు ప్రతిపక్షంగా ఉండగా తాము 2024 లో అధికారంలోకి రాగానే వేతనాలు పెంచుతామని వాగ్దానం చేసి ఇప్పటికీ సంవత్సరం నర దాటుతున్నప్పటికీ అదిగో పెంచడం ఇదిగో పెంచుతాం అని చెప్పడం తప్ప ఆచరణలో వేతనాలు పెంచలేని ఈ ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు డి నిర్మలమ్మ రమణమ్మ నాగరాణి మంజుల హరిత శివలక్ష్మి ప్రసన్న నరసమ్మ రాజ్యలక్ష్మి సరస్వతి ఏఐటియుసి అంగన్వాడీ యూనియన్ నాయకురాలు చంద్రకళ జూలై కాబి వసుంధర ఎస్తేరు సుజాత సీతామాలక్ష్మి తో పాటు జిల్లా వ్యాప్తంగా రెండు వేల మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

1)అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి.
2), పెండింగ్ లో ఉన్న 18 వర్కర్లను క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలి.
3), హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడెన్స్ రూపొందించి అమలు చేయాలి.
4), అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.
5), అన్ని యాప్ లు కలిపి ఒకే యాప్ గా మార్చి సెంటర్ల నిర్వహణకు 5%స్త్ర% ఫోన్లు ఇవ్వాలి ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలి.
6), గ్రాడ్యుటి అమలకు గైడెన్స్ రూపొందించాలి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ లు ఇవ్వాలి. 7) పెండింగ్ లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
8), లబ్ధిదారులకు ఆయిల్ కందిపప్పు క్వాలిటీ పెంచాలి మెనూ ఛార్జీలు పెంచాలి ఉచితంగా గ్యాస్ సర్ఫరా చేయాలి. 8), ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలి ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడి సెంటర్ లో ఉండాలని జీవో ఇవ్వాలి ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలి.

## అంగన్వాడి వర్కర్ల ధర్నాలో ప్రభుత్వానికి హెచ్చరిక.

### -ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:**
రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి వర్కర్లకు 26వేల రూపాయలు జీతాన్ని తక్షణమే అమలు చేయాలని, అన్ని యాప్లను ఒకే యాప్ కు చేర్చాలని, అంగన్వాడి వర్కర్లపై రాజకీయ అధికారుల వేధింపులు ఆపాలని, అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వామపక్ష కార్మిక సంఘాల రాష్ట్ర సమితి పిలుపుమేరకు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు అంగన్వాడి వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" ఏర్పాటు.


### సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ డిసెంబర్ 12:**
పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను నేడు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నిర్వహించారు.
జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హెూంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీ గారికి తెలియచేసినారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు.

## ఉపాధి యావరేజ్ వేజ్ రేట్‌ను అధిగమించి.. జిల్లా ర్యాంకును మెరుగుపర్చాలి.

### పెండింగ్‌లో ఉన్న మస్టర్స్‌ను తక్షణమే అప్డేట్ చేయాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబరు 12:**
ఉపాధి హామీ పథకంలోని యావరేజ్ వేజ్ రేటును అధిగమించి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎపిడిలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్‌ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల పురోగతిపై ఎపిడిలు, ఎపిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డ్వామా పీడీ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17, 18 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నందున, ఉపాధి హామీ బడ్జెట్‌కు సంబంధించిన పనులను వేగవంతం చేసి జిల్లాను మెరుగైన ర్యాంకులో నిలపాలని ఎపీడీలను ఆదేశించారు. లేబర్ బడ్జెట్ అమలులో డోన్, ప్యాపిలి, బెూక్, చాగలమర్రి, బనగానపల్లె మండలాలు తక్కువ పురోగతి నమోదు చేశాయని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న మస్టర్స్‌ను వెంటనే అప్డేట్ చేసి సోమవారం నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. యావరేజ్ వేజ్ రేట్ విషయంలో కొత్తపల్లి, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ మండలాలు నిరుత్సాహకర ఫలితాలు సాధించాయని, సంబంధిత ఎపిడిలు ప్రత్యేక శ్రద్ధతో లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా క్యాటిల్ షేడ్స్, సోక్ పిట్స్, కంపోస్ట్ పెట్టెలు వంటి పనుల్లో వంద శాతం లక్ష్యాలను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# మోటార్ సైకిల్ ను ఢీకొట్టిన ట్రావెల్ బస్సు

## ఇద్దరు మృతి. కోటపాడు లో విషాదం





**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల డిసెంబర్ 12:**
సిరివెళ్ల మెట్ట సమీపంలో గల 40వ జాతీయ రహదారి డివైడర్ వద్ద రక్తసిక్తం అయింది గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు డివైడర్ వద్ద మోటారు సైకిల్ పై రోడ్డు దాటుతున్న నాగయ్య 50 అక్కడికక్కడే మృతి చెందగా సుబ్బరాయుడు 30 చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో తుది శ్వాస వదిలారు. శిరువెళ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన మృతులు శిరివెళ్ల మెట్టవద్ద టీ తాగి స్వగ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా శ్రీ వాసవిట్రావెల్ బస్సు ఢీకొనడంతో తిరిగిరాని లోకాలకు వెళ్లారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సు మోటార్ సైకిల్‌ను ఢీకొట్టి సుమారు 100 మీటర్లు ఈడ్చుకుంటూ వెళ్లినట్లు ప్రజలు చర్చించుకుంతున్నారు. హెూటల్ నిర్వాహకుల నిర్లక్ష్యం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం లైటింగ్ లోపాలే ప్రమాదానికి కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్,శిరివెళ్ళ సీఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్నపీరయ్య ఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాదానికి కారణమైన వాహనాలను రహదారికి దూరంగా తరలించి వాహన రాకపోకలను పునరుద్ధరించారు. కేసు నమోదు,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిన్న పీరయ్య తెలిపారు.

# బ్యాంకర్లు రైతులకు ఆర్థిక సహకారం అందించాలి.

## కేంద్ర-రాష్ట్ర పథకాల అమలుకు బ్యాంకర్లు చేయూతనివ్వాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబరు 12:**
జిల్లాలో రైతులు, స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగే లబ్ధిదారులకు బ్యాంకులు మరింత ప్రోత్సాహకరంగా రుణాలు మంజూరు చేసి ఆర్థిక బలోపేతానికి దోహదపడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆర్బీఐ ఎల్డిఒ నవీన్, నాబార్డ్ డిడిఎం కార్తీక్, డిసిసిబీ సీఈఓ రామాంజనేయులు, ఎల్డిఎం రవీంద్రకుమార్, లైన్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.15,120.09 కోట్ల రుణ లక్ష్యాలు నిర్దేశించబడగా, ఇప్పటి వరకు రూ.10,518.67 కోట్లు మాత్రమే సాధించారని మిగిలిన లక్ష్యాలను నిర్ణీత గడువులోనే పూర్తి చేసేందుకు బ్యాంకులు ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ – ఆర్థిక పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు చేరేందుకు బ్యాంకులు ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా పిఎం సూర్యఘర్ పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 2,200 సౌర ఫలకాలు మాత్రమే ఏర్పాటు చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తుచేశారు. గ్రామాలవారీగా లక్ష్యాలు నిర్ధేశించి, బ్యాంకులు రుణాలు అందిస్తే జిల్లాలో 100 శాతం ఇళ్లకు సోలార్ ఫలకాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందని, తద్వారా గ్రామానికి కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయల వరకు ప్రోత్సాహకం అందించే అవకాశం ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నప్పటికీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ఎం ఎస్ ఎం ఈ, సిసిఆర్సి రుణాల మంజూరు విషయంలో పురోగతి తక్కువగా ఉందని కలెక్టర్ వివరించారు. విద్యా, హౌసింగ్ రుణాలపై కూడా బ్యాంకర్లు దృష్టి పెట్టాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంకు వచ్చే భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, పెచ్చెరువు, బైర్లూటి, నాగలూటి, హటకేశ్వరం ప్రాంతాల చెంచు ప్రజలకు దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు రుణ సహాయం అందించాలని బ్యాంకర్లను సూచించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఆటో డ్రైవర్స్ సేవ వంటి పథకాల్లో 1,74,257 మంది లబ్ధిదారులకు ఈ%-%కెవైసీ పూర్తి కాకపోవడం వల్ల నగదు జమ కాలేదని, ఇప్పటి వరకు 36,317 మంది మాత్రమే పూర్తిచేసామని, ఇంకా 1,37,940 మంది లబ్ధిదారుల ఈ%-%కెవైసీలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. వీటి పూర్తి చేయడంలో బ్యాంకులు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో నిర్మిస్తున్న బహుళ ప్రయోజన గోదాములకు రహదారులు, డ్రైయింగ్ ప్లాట్‌ఫార్ములు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని, దీనిపై బ్యాంకర్లు పెట్టుబడులు, రుణ సదుపాయాల రూపంలో దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. వ్యవసాయం, పశు సంవర్ధక%-%మత్స్య రంగాల పెట్టుబడి ప్రణాళిక.
ఖరీఫ్ 2026, రబీ 2026%-%27 పంటల ఎకరాకు ఆర్థిక ప్రమాణాలు, అలాగే పశుసంవర్ధక మరియు మత్స్య రంగాలకు సంబంధించిన తలసరి పెట్టుబడి 2026%-%27 ప్రణాళికలు సమావేశంలో ఖరారు చేశారు.
నాబార్డ్ డిడిఎం కార్తీక్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చెందిన పోస్టర్లను బ్యాంకుల్లో ఏర్పాటు చేయడం ద్వారా అవగాహన పెరిగి, ఎక్కువమంది లబ్ధిదారులు ప్రయోజనం పొందగలరని తెలిపారు. అలాగే ఎఫ్పిఓలకు రుణ సదుపాయాలు అందిస్తే పెద్ద సంఖ్యలో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అనంతరం నాబార్డు టర్మ్ రుణాలకు సంబంధించిన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# మృతి చెందిన కుటుంబాలకు అండగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల డిసెంబర్ 12:**
శిరివెళ్ళ మండలం కోటపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు, సుబ్బరాయుడు, నాగన్న, గత రాత్రి శిరివెళ్ళ మెట్ట వద్ద బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అక్కడికి వెళ్లి మృతి చెందిన వారికి పూలమాలవేసి నివాళులర్పించారు.
అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని, మీ పిల్లల చదువుల బాధ్యత నేను తీసుకుంటానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ –దహన సంస్కరణ నిమిత్తం వారి కుటుంబాలకు 30, 000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి, టిడిపి గవర్నమెంట్ తరఫున కూడా వారి కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలాగా చూస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

# సెమి క్రిస్మస్ వేడుకకు మంత్రి ఎన్ ఎండి.ఫరూక్, ఫిరోజ్ లకు ఆహ్వానం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12**
డిసెంబర్ 25న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో డిసెంబర్ 22 వ తేదీ అనగా సోమవారం సాయంత్రం 6:00 గంటల నుండి 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు జరుగు గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ ఎండి. ఫరూక్ ని, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి.ఫిరోజ్ ని 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు మరియు వై.యస్.ఆర్ నగర్ మరియు నందమూరి నగర్ అభిశక్తుని పాస్టర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం నంద్యాలలోని వారి క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. జిప్సీ మినిస్ట్రీస్ మరియు అభిశక్తిని పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల అధ్యక్షతన జరిగే ఈ సెమీ క్రిస్మస్ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని మంత్రి ఎన్ ఎండి.ఫరూక్ ని, ఎన్ ఎండి. ఫిరోజ్ ని ఆహ్వానించడం జరిగిందని 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు తెలియజేశారు.

# కొత్తూరు సుబ్బరాయుని లో ఆర్.జే.సీ చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక పూజలు..!

**-ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.**



**ఆంధ్ర ప్రగతి ఎస్ కొత్తూరు/పాణ్యం డిసెంబర్ 12:** ప్రముఖ శైవ క్షేత్రమైన పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ శుక్రవారం సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, క్రిష్ణయ్య స్వామి, రోహిత్ శర్మ, సిబ్బంది ఆలయ సాంప్రదాయములు అయిన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి ప్రసాదం, స్వామివారి ప్రతిమను అందజేశారు. ఆలయ పరిసరములు అంతయు పరిశీలించి, రాబోవు తరాల భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని భూమి సేకరణ చేయాలని, చేయుటకు భక్తుల సహకారము తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శివాలయం నిర్మాణము, క్యూలైన్లు, షెడ్ల నిర్మాణము పనులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి మోహన్, ఇంజనీర్ రవి కిరణ్, ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, నందవరం ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు బాలలను రక్షించిన అధికారులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:** నంద్యాల జిల్లా అధికారుల అప్రమత్తతతో మరో పెద్ద బాల కార్మిక/మానవ అక్రమ రవాణా ఘటన బయటపడింది. బీహార్‌కి చెందిన నలుగురు, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇద్దరు బాలలను అనంతపురం, అనంతరం అక్కడి నుంచి బెంగళూరు పట్టణాల్లో పని కోసం తీసుకెళ్తుండగా శుక్రవారం రైలులో గుర్తించారు. గాజులపల్లి సమీపంలో నంద్యాల రైల్వే స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో బాలల అనుమానస్పద ప్రయాణాన్ని అధికారులు గుర్తించి వెంటనే చర్యలు చేపట్టారు. నంద్యాల జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, బచ్పన్ బచావో ఆందోళన్, రైల్వే పోలీసులు, హెర్డ్స్ ఎన్జీవో సంయుక్తంగా బాలలను వారి ఏజెంట్ల నుంచి రక్షించారు. చిన్నారులను పని కోసం తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి, ఈ రవాణా వలయంలో ఉన్న వారిని గుర్తించేందుకు దర్యాప్తును ప్రారంభించారు. తరువాత చిన్నారులను ఉమ్మడి కర్నూలు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) ముందు హాజరుపరిచారు. తాత్కాలిక వసతి కోసం వారిని కడపలోని గవర్నమెంట్ చిల్డ్రెన్ హెూమ్ ఫర్ బాయ్స్‌కు తరలించారు. సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఎస్. జుబైదా బేగం మాట్లాడుతూ పిల్లల పూర్తి వివరాలు, కుటుంబ నేపథ్య నివేదికలు వచ్చిన వారిని వారి స్వస్థలాలకు పంపించే ప్రక్రియ చేపడతామని తెలిపారు. “సంబంధిత జిల్లాల సీడబ్ల్యూసీలు విచారణ నివేదికల ఆధారంగా బాలలను తల్లిదండ్రులకు అప్పగిస్తాయి,” అని ఆమె వెల్లడించారు. ఈ రక్షణ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ సభ్యుడు పాటిల్ సంజీవ రెడ్డి, కె. మధు సుధాకర్, డీసీపీవో స్వప్న ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



# హజరత్ సయ్యద్ మీర్ హాషం దెహలివాలె సాహెబ్ ఊరుసు వేడుకల్లో పాల్గొన్న ఎన్ ఎండి. ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె డిసెంబర్ 12:**
నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలో నిర్వహించిన హజరత్ సయ్యద్ మీర్ హాషం దెహలివాలె సాహెబ్ ఊరుసు వేడుకలకు హాజరవ్వడానికి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్ దర్గా చేరుకోవడంతో వారికి పీఠాధిపతులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్బంగా దర్గా షరీఫ్ నందు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,అనంతరం భక్తి భావాన్ని మరింతగా అలరించిన ఖవ్వాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, దర్గా కమిటీ సభ్యులు యస్. అబ్దుల్ వహాబ్, ఫిరోజ్ అలీ ఖాన్,చాంద్ బాష, కరీముల్లా, మహ్మద్ ఫరూక్, జమీర్, అన్వర్ హుసేన్, మాబు జైలాన్, అలీం,పఠాన్ జాకీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.





# మస్జీద్ -ఏ. అజీజ్ కమిటీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎన్ ఎండి.ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:**
నంద్యాల పట్టణం ఉప్పరిపేటలోని మస్జీద్ ఏ అజీజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి. ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలు తమ కుటుంబంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కుల మత భేదాలు లేకుండా ప్రజల అవసరాల మేరకు సేవలు అందిస్తున్నామన్నారు. నంద్యాల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కమిటీ సభ్యులు వివరించిన సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీనిచ్చారు.
ఇటీవల మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మనియార్ ఖలీల్, ఉప్పరి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఉప్పరి సురేష్ బాధ్యతలు స్వీకరించడంతో మస్జీద్ కమిటీ సభ్యుల తరపున వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో

# వైభవంగా స్పోర్ట్స్ డే వేడుకలు





**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 12:** నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీలోని గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహించనున్న వార్షిక స్పోర్ట్స్ డే ప్రారంభ వేడుకకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై తన చేతులా మీదుగా క్రీడాపోటీలను ప్రారంభించి క్రికెట్ వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. గురురాజా విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అటు విద్య రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు క్రీడా రంగంలో కూడ మంచి ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు.ప్రతి విద్యార్థి విద్యతో పాటు ఎదో ఒక క్రీడాలో ప్రావీణ్యం సాధించాలని తద్వార శారీరకంగా మరియు మానసికంగా ధృడంగా ఉంటూ భవిష్యత్తు లో ఎటువంటి సమస్య వచ్చిన ఎదురుకొనే సామర్థ్యం వారికి వస్తుందని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాల్లో రాణించిన క్రీడాకారులకు ప్రత్యేకంగా రిజర్వేషన్ ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటిల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందిస్తూ వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురురాజా విద్యాసంస్థల అధినేత డా దస్తగిరి రెడ్డి,రామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మెన్ డా రామకృష్ణ రెడ్డి, టీడీపీ నాయకులు తాతిరెడ్డి తులసిరెడ్డి, షేక్షావలి రెడ్డి, మౌలాలి రెడ్డి, డి ఎస్ డి ఓ రాజు, అధ్యాపకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.


















# ఆర్టీసీని గాడిలో పెడుతున్నాం

**ఎంది ద్వారకా తిరుమల రావు వెల్లడి**

విజయవాడ,**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి** ప్రభుత్వ సహకారంతో పలు సంస్థల నుంచి ఆర్టీసీ తీసుకున్న రుణాలను సకాలంలో తీర్చుతున్నామని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు అన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను క్రమంగా పరిష్కరిస్తూ వస్తున్నట్లు చెప్పారు. గతంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంతో అనేక సమస్యలు వచ్చాయన్న ఎండీ.. కూటమి ప్రభుత్వ సహకారంతో సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ప్రధాన ఉద్యోగసంఘం ఎన్ఎంయూఏ ద్వితీయ రాష్ట్ర మహాసభలకు తిరుమలరావు ముఖ్య అతిథిగా



హాజరయ్యారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ సహా అన్ని జిల్లాల ఏన్ఎంయూఏ నేతలు, పెద్దఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న స్త్రీ శక్తి పథకాన్ని ఆర్టీసీ ఉద్యోగులు విజయవంతం చేశారన్న ఎండీ ద్వారకా తిరుమలరావు.. స్త్రీ శక్తి పథకం సమర్థంగా అమలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు అభినందించినట్లు చెప్పారు. స్త్రీ శక్తి పథకం విజయవంతం చేయడంలో డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బంది కృషి అమోఘమని ప్రశంసించారన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు 7శాతం పెరిగాయన్న ద్వారకా తిరుమలరావు.. ఏపీఎస్ ఆర్టీసీలో మాత్రం ప్రమాదాలు 9 శాతం తగ్గాయన్నారు. సీఎం చంద్రబాబు అంగీకరించడంతో ఆర్టీసీలో 7వేల మందికి పదోన్నతులు వచ్చాయని, రిటైర్డ్ ఉద్యోగులకు విలీనం తర్వాత ఇఊ÷హా రద్దు చేయగా.. ఈ ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు.

# ఇండిగో వ్యవహారంపై సిసిఐ దృష్టి

## సుమోటోగా విచారణకు సిద్ధం

న్యూఢిల్లీ,**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**విమానాల రద్దుతో దేశీయ విమాన రంగంలో కలకలం రేపిన ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టి సారించింది. మార్కెట్‌లో న్యాయబద్ధమైన పోటీకి సంబంధించి ఇండిగో ఏవైనా నిబంధనలు ఉల్లంఘించిందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ప్రాథమిక పరిశీలన ప్రారంభించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇండిగో విషయంలో సీసీఐ సుమోటోగా దృష్టి సారించింది. మార్కెట్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్స్‌గా ఉన్న ఇండిగో తన స్థాయిని దుర్వినియోగ పరిచిందా అనే అంశాన్ని పరిశీలిస్తోంది. అయితే, ఈ అంశంలో ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదు దాఖలు కాలేదు. స్థూలంగా మార్కెట్‌లో ఇండిగోకు ఉన్న ఆధిపత్యంతో పాటు వివిధ మార్గాల్లో సంస్థ స్థితిని కూడా పరిశీలిస్తున్నామని అధికారి ఒకరు తెలిపారు. అధిక ధరలు, ఇతరులకు మార్కెట్‌లో స్థానం దక్కకుండా చేయడం వంటి ఉల్లంఘనలు జరిగాయో లేదో తేల్చేందుకు రంగంలోకి దిగారు. మార్కెట్‌లో ఆధిపత్య సంస్థగా ఉండటంలో తప్పు లేదని, ఈ స్థానాన్ని దుర్వినియోగ పరిస్తేనే తప్పు అవుతుందని అధికార వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం, సీసీఐ తొలుత ప్రాథమిక సమాచారం ఆధారంగా పరిశీలన నిర్వహిస్తుంది. ఉల్లంఘన జరిగినట్టు ప్రాథమికంగా తేలితే పూర్తి స్థాయి దర్యాప్తు మొదలవుతుంది. ఇప్పటికే ఇండిగోపై డీజీసీఏ దృష్టి పెట్టింది.లట్‌ల రద్దుకు గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. పైలట్ డ్యూటీ, విశ్రాంతికి సంబంధించిన కొత్త నిబంధనలకు అనుగుణంగా ఎ÷–లానింగ్ లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ప్రధాన కారణం ఇదే అయి ఉండొచ్చన్న అంచనాకు అధికార వర్గాలు వచ్చాయి. ఇక డీజీసీఏ ఇప్పటికే ఇండిగో ప్రధాన కార్యాలయంలో కార్యకలాపాల పర్యవేక్షణకు ఇద్దరు ప్యానల్ సభ్యులను పంపించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పల్లె రైజింగ్‌తోనే తెలంగాణ రైజింగ్ సాధ్యం

**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**
తెలంగాణ పల్లెపోరులో తొలిదశ పూర్తయ్యింది. మలిదశ, మూడోదశతో పంచాయితీ ఎన్నికలు పూర్తి కానున్నాయి. ఈ క్రమంలో గత రెండేళ్లుగా గ్రామాలు కునారిల్లాయి. కనీస వసతులు లేవు. గ్రామాల్లో అత్యధిక శాతం అధికార కాంగ్రెస్ గెలుపొందినట్లు సమాచారం. గుర్తులు లేకుండా పోరు జరిగినా, సాధారణంగా అధికార పార్టీ అండదండలు ఉన్నవారే సర్పంచ్‌లుగా గెలుస్తారు. విపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలోనే గెలిచారు. బిజెపి కూడా సత్తా చాటింది. ఈ క్రమంలో గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. ఫ్యూచర్ సిటీ, దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేనివేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల




భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు ఉద్యుక్తులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. ఎందుకంటే తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటుతోంది. ప్రజలు సిఎంపై నమ్మకంతో ఉన్నారని తెలుస్తోంది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బిఆర్ఎస్ 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారులు అత్యధిక సర్పంచ్, వార్డు స్థానాలను కైవసం చేసుకున్న తీరును చూస్తే ప్రభుత్వంపై ఆశతో ప్రజలు ఉన్నారని గుర్తించాలి. మిగతా రెండు విడతల్లోనూ భిన్నంగా ఫలితాలు ఉండవు. ఉన్నా పట్టించు కోవద్దు. ఎవురు గెలిచినా గ్రామ అభివృద్ధిలో భాగం చేయాలి. ప్రపంచ చిత్రపటంలో తెలంగాణను ముందువరసలో నిలబెడతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యయసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా,ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ చుట్టూ తెలంగాన అభివృద్ధి చెందడానికి అనువైన వాతావరణం ఉంది. ఎందుకంటే రవాణాను విస్తరిస్తే గ్రామాలు వాటంతట అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్ ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ అవసరాన్ని ప్రపంచం గుర్తించింది. ఇందులో పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. ఇటీవల ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతంగా జరిగింది. 'తెలంగాణ రైజింగ్' పేరుతో జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధానంగా అంతర్జాతీయ పెట్టుబడులను సాధించటం, మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేయటం; 2047 నాటికి దేశ జీడీపీలో 10శాతం వాటాను సాధించటం; చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... మొదలైన లక్ష్యాలతో జరిగింది. ఈ సమ్మిట్‌లో దాదాపుగా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర చరిత్రలో ఇదో రికార్డ్. ఇలాంటి సమయంలోనే గ్రామాలను అభివృద్ధిలో భాగం చేయాలి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను అందుకు సన్నద్ధం చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉజ్వల తెలంగాణ నిర్మాణానికి పూనుకుంటే అది దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. ఈ క్రమంలో కొత్త సర్పంచ్‌ల రాకతోనే వారిని కార్యక్షేత్రంలోకి దింపాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధికి దోహదపడేలా చేయాలి. అప్పుడే తెలంగాన కల సాకారం కాగలదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి.

# కేంద్రమాజీమంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

## సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కాంగ్రెస్ నేతలు

ముంబై, **డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి** కేంద్ర మాజీ మంత్రి, లోక్‌సభ మాజీ స్పీకర్, కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు. పలు కీలక బాధ్యతలు నిర్వర్తించిన శివరాజ్ పాటిల్ శుక్రవారం ఉదయం కన్నుమూశారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో



సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోదీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా, లోక్‌సభకు కూడా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శివరాజ్‌పాటిల్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు. పాటిల్‌తో సన్నిహిత సంబంధం ఉందని, ఎన్నో మధురమైన జ్ఞాపకాలు ఉన్నాయని ఖర్గే ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. గొప్ప గౌరవప్రదమైన రాజనీతిజ్ఞుడైన పాటిల్.. కీలకమైన రాజ్యాంగ పార్లమెంటరీ బాధ్యతలను నిర్వర్తించారు. భారతదేశ ప్రజాస్వామ్య సంస్థలకు గణనీయంగా తోడ్పడ్డారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, ఆయన సమగ్రత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను ఆరాధించిన వారందరికీ తీరని లోటు. కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పాటిల్ మృతికి సంతాపం తెలిపారు. పాటిల్ మరణం చాలా హృదయ విదారకమైనది. పార్టీకి పూడ్చలేని నష్టం. ప్రజాసేవ పట్ల ఆయన అంకితభావం, దేశానికి ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి అని రాహుల్ పేర్కొన్నారు.

# వాల్మీకులను ఎస్టీల్లో చేర్చాలి

## పార్లమెంట్‌లో డిమాండ్ వినిపించిన ఎంపిలకు కృతజ్ఞతలు

కర్నూలు, **డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**వాల్మీకి సమాజానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో గట్టిగా స్వరం వినిపించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిలకు జాతీయ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి నేత బలరాం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా వాల్మీకులు అనుభవిస్తున్న అన్యాయం, రిజర్వేషన్ కోసం జరుగుతున్న



నిరంతర పోరాటాన్ని గుర్తించిన ఎంపీలు దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంటులో అంశాన్ని లేవనెత్తడం చారిత్రాత్మక పరిణామమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అప్పటి పాలకుల నిర్ణయాలతో సమాజాన్ని ప్రాంతాలవారీగా విభజించి రిజర్వేషన్ హక్కులను హరించారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, వాల్మీకుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎంపీల పోరాటాన్ని వాల్మీకి సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఇదే తీరులో అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా గళమెత్తాలని బలరాం విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో ఎంపీలు వినిపించిన గళానికి బలాన్నిచ్చేందుకు జిల్లా, మండల స్థాయిలో వాల్మీకి సమాజాన్ని సంఘటితం చేస్తూ ఉద్యమాలను మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు. ఎస్టీ రిజర్వేషన్ అమలులోకి వస్తే వేలాది వాల్మీకి విద్యార్థులు, నిరుద్యోగ యువతకు విద్య ఉద్యోగాల్లో బంగారు అవకాశాలు లభిస్తాయని, వారి భవిష్యత్తు వెలిగిపోతుందని బలరాం నమ్మకం వ్యక్తం చేశారు. వాల్మీకుల హక్కుల సాధన కోసం అందరూ ఒకే వేదికపైకి వచ్చి ఆందోళనలను మరింత జోరుగా కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# మద్రాస్ హైకోర్టులో ఏదో తప్పు జరుగుతోంది

## : సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

### విజయ్ పార్టీ కేసు.. మద్రాస్ హైకోర్టు పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

**డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి**
మద్రాస్ హైకోర్టులో కేసుల లిస్టింగ్, విచారణకు సంబంధించి అనుసరిస్తున్న నిబంధనలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. "అక్కడ ఏదో తప్పు జరుగుతోంది" అని వ్యాఖ్యానిస్తూ, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని హైకోర్టును ఆదేశించింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదిగా చేర్చి నోటీసులు జారీ చేసింది. నటుడు విజయ్ స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీకి



సంబంధించిన కరూర్ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టులోని రెండు వేర్వేరు బెంచ్‌లు పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సీబీఐ విచారణను మధురై బెంచ్ తిరస్కరించగా, కేవలం రోడ్‌షోలకు మార్గదర్శకాలు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై చెన్నై బెంచ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)తో విచారణకు ఆదేశించడాన్ని అనుచితమని గతంలోనే సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి మాట్లాడుతూ, "హైకోర్టులో ఏదో తప్పు జరుగుతోంది. మేం దీన్ని పరిశీలించాల్సి ఉంది" అని వ్యాఖ్యానించారు. తమిళనాడు ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ఎన్.కె. కౌల్ వాదనలు వినిపిస్తూ.. ఈ ఘటనపై తాము ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్‌పై స్టేను ఎత్తివేయాలని కోరారు. అయితే, ముందుగా హైకోర్టు పనితీరుకు సంబంధించిన అంశాన్ని తేలుస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. సెప్టెంబర్ 27న కరూర్‌లో జరిగిన ఈ తొక్కిసలాటలో 41 మంది మరణించగా, 60 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

# పౌరసత్వానికి ముందే ఓటరుగా సోనియా దరఖాస్తు

## కేసులో బలమైన ఆధారాలను సమర్పిస్తారా?

న్యూఢిల్లీ, **డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి** ఓటర్ల జాబితాలో పేరు చేర్పుపై సీనియర్ కాంగ్రెస్ నేత సోనియా గాంధీకి మంగళవారం ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. అయితే దీనికి సంబంధించి ఆధారాలు బయటపడాల్సి ఉంది. అప్పుడే ఆమెపై వచ్చిన ఆరోపణలు రుజువు కాగలవు. బట్టకాల్చి మీద వేసే ప్రయత్నాలు మాత్రం సరికాదు. 1983లో భారత పౌరసత్వం రావడానికి మూడేళ్లముందుగానే ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారన్న ఆరోపణపై దర్యాప్తునకు తిరస్కరిస్తూ మెజిస్ట్రేట్ గతంలో ఆదేశాలు ఇచ్చారు. దీన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఢిల్లీ కోర్టు తాజాగా నోటీసులు జారీ చేసింది. సెప్టెంబరు 11న మెజిస్ట్రేట్ కోర్టులో దాఖలైన రివిజన్ పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగె విచారించారు. ఇది చట్టబద్ధంగా సమర్థనీయం కాదని, సారాంశ లోపంతో కూడిన ఆరోపణలున్నాయని కోర్టు



అభిప్రాయపడింది. మేజిస్టీరియల్ కోర్టు ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే సోనియాకు, పోలీసులకు నోటీసులు జారీ చేసిన తర్వాత, తదుపరి విచారణ నిమిత్తం జనవరి 6వ తేదీకి ఈ అంశాన్ని వాయిదా వేశారు. సెంట్రల్ ఢిల్లీ కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, న్యాయవాది వికాస్ త్రిపాఠి ఈ రివిజన్ పిటిషన్ వేశారు. 1980 జనవరిలోనే సోనియా పేరును న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓటరుగా చేర్చారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అప్పటికి ఆమె భారత పౌరురాలు కాదని తెలిపారు. ఈ విషయమై ఫోర్జరీ జరిగిందని, ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని మోసం చేశారని పిటిషనర్ పేర్కొన్నారు. అయితే ఈ ఆరోపణలను ప్రియాంకా గాంధి ఖండించారు. దీనిక ఏమైనా ఆధారాలున్నాయా అని ప్రశ్నించారు. ఇది పూర్తిగా అబద్ధమని, ఆమె పౌరసత్వం పొందిన తరువాతే ఓటు హక్కు పొందారని తెలిపారు. 80 ఏళ్ల వయసులో ఆమెపై ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు.. రాజకీయ దురుద్దేశంతోనే సోనియాను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు..అయితే పిటిషన్ దారుడు తనవద్ద ఉన్న ఆధారాలను బయటపెట్టినప్పుడే దీనికి విశ్వసనీయత ఉంటుంది.

# కొనసాగుతున్న కర్నాటకం

## వేడెక్కుతున్న విందు రాజకీయం

### ఎమ్మెల్యేలతో డికె డిన్నర్ మీటింగ్



బెంగళూరు, **డిసెంబర్ 12ఆంధ్ర ప్రగతి** కర్ణాటక రాజకీయాలు కొన్ని నెలలుగా చర్చనీయాంశమవుతున్నాయి. సిఎం పదవి కోరుకుంటున్న డికె శివకుమార్ ఎత్తులు వేస్తున్నారు. అంతకు మించి అన్నట్లు సిద్ధరామయ్య కూడా పావులు కదుపుతున్నారు. దీంతో ఇప్పుడు ఈ ఇద్దరి రాజకీయం హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిల్లీ పర్యటనలు, బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఇప్పుడు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విందు రాజకీయం చేశారు. గురువారం రాత్రి 30 మందికి పైగా ఎమ్మెల్యేలతో కలిసి శివకుమార్ డిన్నర్ చేశారు. వారిలో కొందరు మంత్రులు కూడా ఉన్నారని, కాంగ్రెస్ నేత ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఈ మీటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భాజపా నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా ఈ డిన్నర్‌కు వచ్చినట్లు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొందరు మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలతో కలిసి ఒకరోజు ముందు ఇలాంటి డిన్నర్‌లోనే పాల్గొనడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ఇవన్నీ సాధారణ కార్యక్రమాలేనని నేతలు చెబుతున్నారు. ఎమ్మెల్యే ఇంట్లో జరిగిన విందులో పాల్గొన్నాం. అందులో ప్రత్యేకత ఏమీ లేదు. అదొక స్నేహపూర్వక సమావేశం'అని డీకే అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తోన్న తరుణంలో ఈ బల ప్రదర్శనలు జరుగుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం13 డిసెంబర్ 2025

# భారత్ దారుణ ఓటమికి అనేక కారణాలు




తొలి టీ20లో దక్షిణాఫ్రికా జట్టుపై వంద పరుగులకు పైగా తేడాతో నెగ్గిన భారత్ రెండవ T20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. తెలుగు తేజం తిలక్ వర్మ (62) హాఫ్ సెంచరీ చేసినప్పటికీ, ఇతరుల నుంచి సహకారం లేకపోవడంతో ఇండియాకు ఓటమి తప్పలేదు. దక్షిణాఫ్రికా మొదట బ్యాటింగ్ చేసి 213 పరుగులు చేసింది. అయితే ఛేజింగ్‌కు బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. గాయం నుంచి కోలుకున్న శుభ్‌మన్ గిల్ డకౌట్ అయ్యాడు. టాస్ గెలిచిన తర్వాత కూడా ఇండియా తప్పుడు నిర్ణయాల కారణంగా ఘోరంగా ఓడిపోయింది.భారత్ మొదటి 2 ఓవర్లలోనే స్టార్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ వికెట్లు కోల్పోయింది. మూడో స్థానంలో అక్షర్ పటేల్‌ను పంపించారు, అతను పవర్‌ప్లేలో అంచనాలను అందుకోలేకపోయాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రెగ్యూలర్‌గా వచ్చినట్లు మూడో స్థానంలో బ్యాటింగుకు వచ్చి ఉంటే, అతని 30- 40 పరుగుల వేగవంతమైన ఇన్నింగ్స్ మ్యాచ్‌కు ప్లస్ అయ్యేది. అక్షర్ నంబర్ 3కి రావడంతో తిలక్ వర్మతో సహా అందరు బ్యాట్స్‌మెన్‌ల స్థానాలు కిందకు జరిగాయి. ఫినిషర్ పాత్ర పోషించే శివమ్ దూబే ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఎవరైతే పవర్ హిట్టర్, స్టార్ బ్యాటర్ కాదో అతడ్ని కీలక స్థానంలో బ్యాటింగ్ కు దింపడంతో మిగతా బ్యాటర్ల స్థానాలు మారాయి. భారత టీ20జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేలవమైన ఫామ్ కంటిన్యూ చేస్తున్నారు. గిల్ ఖాతా తెరవకుండానే డకౌట్ కాగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 5 పరుగులు చేశాడు. ఈ ఏడాది గిల్ ఒక్క టీ20అర్ధ సెంచరీ కూడా చేయలేదు. కెప్టెన్ సూర్య టీ20 సగటు ఈ సంవత్సరం కేవలం 14.4గా ఉంది. గిల్, సూర్యకుమార్ బాధ్యతగా ఆడకపోవడం ఇండియా ఓటమికి ఒక ప్రధాన కారణం.హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, 7.3 ఓవర్లలో భారత్ స్కోరు 67/4. ఆ సమయానికి భారత జట్టు 12.3 ఓవర్లలో 147 పరుగులు చేయాల్సి ఉంది. అలాంటి సమయంలో ఏ బ్యాటర్ వచ్చినా జట్టు వేగంగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు సాధిస్తాడని ఆశిస్తుంది. కానీ హార్దిక్ ఆ సమయంలో చాలా నెమ్మదిగా ఆడాడు. 23 బంతుల్లో హార్దిక్ పాండ్యా 20 పరుగులు చేశాడు. ఇది భారత జట్టుకు మరింత భారంగా మారింది.భారత జట్టు ఓటమికి పునాది మొదటి ఇన్నింగ్స్‌లోనే పడింది. టీ20 జట్టులోని ఇద్దరు భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ఘోరంగా విఫలమయ్యారు. వీరిద్దరూ కలిసి ప్రత్యర్థి జట్టుకు 99 పరుగులు సమర్పించుకున్నారు. బుమ్రా 4 ఓవర్లలో 45 పరుగులు ఇవ్వగా, అర్ష్‌దీప్ తన ఓవర్లలో ఏకంగా 54 పరుగులు ఇచ్చాడు. ఓ ఓవర్ లో అయితే అర్షదీప్ ఏకంగా 7 వైడ్ బాల్స్ వేశాడు.అక్షర్ పటేల్ మూడో ఓవర్లోనే, అది కూడా కీలకమైన 3వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. పవర్‌ప్లేలో వచ్చి వేగంగా బ్యాటింగ్ చేయాల్సి ఉండగా, ఇన్నింగ్స్‌లో ఆరో ఓవర్ వరకు 17 బంతులు ఆడిన అక్షర్ పటేల్ కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. అక్షర్ పటేల్ ఇన్నింగ్స్ వేగాన్ని పెంచలేక పోయాడు. 21 బంతుల్లో 21 పరుగులు మాత్రమే చేయడంతో తరువాత బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. దాంతో మిగతా బ్యాటర్లు కీలక సమయంలో పరుగులు రాబట్టలేకపోయారు.

# 171 పరుగులతో వైభవ్ సూర్యవంశీ ఊచకోత




దుబాయ్ వేదికగా అండర్- 19 ఆసియా కప్ 2025 ప్రారంభమైంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్‌లో భారత్- యూఏఈ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. టీమ్ఇండియా చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా రెచ్చిపోయాడు. 95 బంతుల్లోనే 171 పరుగులు నమోదు చేశాడు. దీంతో భారత్ అరుదైన రికార్డ్ సృష్టించింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ, భారత్‌ను మొదట బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. సూర్యవంశీతోపాటు అరోన్ జార్జ్ (69 పరుగులు), విహాన్ మల్హోత్ర (69 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 భారీ స్కోర్ సాధించింది. అండర్ 19 విభాగంలో టీమ్ఇండియాకు ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఈ క్రమంలో యువ భారత్ 21ఏళ్ల రికార్డ్‌ను బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్‌కు ముందు 2004లో టీమ్ఇండియా చేసిన 425 పరుగులు టాప్‌లో ఉండేది.ఈ ఏడాది వైభవ్ సూర్యవంశీ అత్యుత్తమ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. మ్యాచ్ ఏదైనా, ఫార్మాట్ ఏదైనా, ప్రత్యర్థి ఎవరైనా వైభవ్ మాత్రం అస్సలు తగ్గేదేలే అన్నట్లు ఆడుతున్నాడు. సెంచరీ బాదడమే తన పని అన్నట్లు బంతిని కసితీరా బాదేస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంతరీతో సత్తాచాటిన అతడు, తాజా మ్యాచ్‌లోనూ శతకంతో మెరిశాడు. ఆకాశమే హద్దుగా చెలరేగిన వైభవ్ 55 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్‌గా 95 బంతుల్లో 171 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు బాదడం విశేషం. రెండో వికెట్‌కు అరోన్ జార్జితో కలిసి వైభవ్ 146 బంతుల్లో 212 పరుగులు జోడించాడు.టీమ్ఇండియా ఇన్నింగ్స్‌లో చివర్లో వేదాంత్ త్రివేది (38 పరుగులుబీ 34 బంతుల్లో, 3%ఇ%4) ఆకట్టుకున్నాడు. అభిజ్ఞాన్ కుందు (32 పరుగులుబీ 17 బంతుల్లో, 3%ఇ4, 1ఇ% 6), కాన్సిక్ చౌహాన్ (28 పరుగులుబీ 12 బంతుల్లో, 1%ఇ4, 3ఇ%6) మెరుపులు మెరిపించారు. యూఏఈ జట్టు బౌలర్లలో ఉద్దిశ్ సురి, యుగ్ శర్మ చెరో 2, షలోమ్ డిసౌజ, యాయిన్ రాయ్ తలో 1 వికెట్ తీసుకున్నారు. కాగా, ఈ మ్యాచ్‌లో భారత్ 234 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. ఛేదనలో యూఏఈ ఓవర్లన్నీ ఆడి 7 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. చివర్లో ఉద్దిశ్ సూరి (78లి) రాణించాడు. పృథ్వీ మధు (50) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. టీమ్ఇండియా బౌలర్లలో దీప్‌వశ్ 2, కిషన్ కుమార్, హెనిల్ పటేల్, ఖిలాన్ పటేల్, విహాన్ మల్హోత్ర తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

# ధోని అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు




ఇండియన్ ప్రీమియర్ లీగ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా వేలం పాటలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ అన్నీ ఫ్రాంచైజీలు అత్యుత్తమ ప్రతిభ కలిగినవారిని పొందడానికి గట్టిగా పోటీపడతాయి. ఎన్నో సంవత్సరాలుగా మంచి ప్రతిభను కనబరుస్తారనే ఆటగాళ్లను.. భారీ వేలం వేసి సొంతం చేసుకుంటున్నారు. టైట్ మ్యాచ్‌లలో తేడాను చూపించగల గేమ్-ఛేంజర్‌లపై జట్లు అపారమైన విలువను ప్రతిబింబిస్తాయి. 2008లో జరిగిన మొదటి ఐపీఎల్ వేలంలో ఎంఎస్ ధోని అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. చెన్నై సూపర్ కింగ్స్ 9.5 కోట్లకు ధోనిని కొనగోలు చేసింది. ఈ లీగ్‌లో పెద్ద మొత్తంలో వేలం వేయడానికి నాంది పలికింది. తరువాతి సంవత్సరం.. కెవిన్ పీటర్సన్, ఆండ్రూ ఫ్లింటాఫ్ వంటి ఆటగాళ్లు 9.8 కోట్లు సాధించారు. ఇది అంతర్జాతీయ తారలకు ఉన్న డిమాండ్‌ను హైలైట్ చేశాయి. తదుపరి దశాబ్దంలో పెరుగుతున్న ధరల ధోరణి కొనసాగింది. గౌతమ్ గంభీర్ 2011లో 14.9 కోట్లతో అత్యధిక ధర కలిగిన ఆటగాడిగా నిలిచాడు. ఆ తర్వాత 2012లో రవీంద్ర జడేజా 12.8 కోట్లు పలికాడు. అనుభవజ్ఞులైన, మ్యాచ్-విన్నింగ్ ఆటగాళ్ల విలువను చూపిస్తూ.. %=జదీ%, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా 14 కోట్లు, 16 కోట్లకు యువరాజ్ సింగ్ కోసం పెద్ద మొత్తంలో సంతకాలు చేశారు. అదేవిధంగా షేన్ వాట్సన్, బెన్ స్టోక్స్, పాట్ కమ్మిన్స్ తరువాతి వేలాలలో 9.5 కోట్ల నుంచి 15.5 కోట్ల వరకు అధిక ఫీజులను పొందారు. ఇది వారి ఆల్-రౌండ్ సామర్థ్యాలను ప్రతిబింబిస్తుంది. ఇటీవలి కాలంలో ఈ వేలం కొత్త శిఖరాలకు చేరుకుంది.

# మళ్లీ ఒలింపిక్స్ బరిలోకి రెజ్లర్ వినేశ్ ఫొగాట్





ప్రముఖ ఇండియన్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ శుక్రవారం కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. తన రిటైర్‌మెంట్‌ను వెనక్కు తీసుకుంటున్నానని, 2028 ఒలింపిక్స్‌లో మెడల్ సాధించడమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని ప్రకటించారు. పారిస్ ఒలింపిక్స్‌లో నిర్దేశిత వెయిట్ కంటే 100 గ్రాములు ఎక్కువ ఉండడంతో వినేశ్ ఫొగాట్ (31 ఏళ్లు)ను అనర్హులిగా ప్రకటించి, ఫైనల్‌లో ఆడనివ్వలేదు. రన్నరప్ పతకం కూడా ఇవ్వలేదు. దీనితో ఆమె బరువైన హృదయంతో రెజ్లింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. వాస్తవానికి ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన తొలి భారతీయ మహిళగా వినేశ్ ఘనత సాధించారు. కానీ ఆమె ఒలింపిక్స్ మెడల్ కల పారిస్ ఒలింపిక్స్‌లో చెదిరిపోయాయి. ఈ నేపథ్యంలో దాదాపు 18 నెలల తర్వాత ఆమె ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్టు పెట్టారు. తన రెజ్లింగ్ కెరీర్‌ను తిరిగి ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పారిస్ ఒలింపిక్స్‌తో మీ కెరీర్ ముగిసిందా అని చాలా మంది అడుగుతూనే ఉంటారు. చాలా కాలంగా ఈ ప్రశ్నకు నా దగ్గర సమాధానం లేకుండా పోయింది. నేను నా రెజ్లింగ్ మ్యాట్ నుంచి, ఒత్తిడి నుంచి, అంచనాల నుంచి, చివరికి నా సొంత ఆశయాల నుంచి కూడా దూరంగా ఉండాల్సి వచ్చింది. కానీ ఇన్నేళ్లలో మొదటిసారిగా నేను కాస్త ఊపిరిపీల్చు కోగలిగాను.నా సుదీర్ఘ ప్రయాణంలోని ఎత్తుపల్లాలను అర్థం చేసుకోవడానికి నేను కొంత సమయం తీసుకున్నాను. నేను కెరీర్‌లో ఎన్నో ఎత్తులు చూశాను. అందులో ఈ ప్రపంచం ఎన్నడూ చూడని హృదయ విదారకర ఘటనలు, త్యాగాలు ఎన్నో ఉన్నాయి. ఇదంతా చూసిన తర్వాత నేను ఓ సత్యాన్ని తెలుసుకున్నాను. నేను ఇప్పటికీ ఈ రెజ్లింగ్ క్రీడను ప్రేమిస్తున్నాను. నేను ఇప్పటికీ పోటీ చేయాలని అనుకుంటున్నాను. ఇన్నేళ్ల నిశ్శబ్దంలో నేను మరిచిపోయిన ఓ విషయాన్ని మళ్లీ కనుగొన్నాను. అదేమిటంటే 'నాలో ఆ ఫైర్ ఇప్పటికీ ఉంది'. క్రమశిక్షణ, దినచర్య, పోరాటం- అది నా స్వభావంలోనే ఉంది. నేను ఎంత దూరం పయనించినా, అందులో ఒక భాగం రెజ్లింగ్ మ్యాట్‌పైనే ఉండిపోతుంది. అందుకే నేను ఎలాంటి భయాలు లేకుండా, పరిస్థితులకు లొంగిపోకుండా 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ కోసం సిద్ధమవుతున్నానని తెలిపారు. వినేశ్ ఫొగాట్ గతేడాది హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జులానా నియోజక వర్గం నుంచి పోటీ చేసి 6,000 ఓట్ల తేడాతో గెలిచారు. దీనితో ఆమె ఓ వైపు రాజకీయ జీవితం గడుపుతూనే, మరోవైపు రెజ్లింగ్‌పై దృష్టి సారించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒలింపియన్ వినేశ్ ఫొగాట్, రెజ్లర్ సోమ్‌వీర్ రథీని వివాహం చేసుకున్నారు. వారికి 2025 జులైలో ఒక మగ బిడ్డ జన్మించాడు. ఈ విధంగా చూస్తే, తల్లి అయిన తరువాత తిరిగి బరిలోకి దిగుతున్న ఎలైట్ భారతీయ అథ్లెట్ల జాబితాలో వినేశ్ చేరనున్నారు. వినేశ్ తన తాజా ఇన్‌స్టా పోస్టులో తన చిన్నారి బాబు గురించి కూడా ఓ విషయం చెప్పారు. "ఈసారి నేను ఒంటరిగా నడవడం లేదు. నా కొడుకు కూడా నా జట్టులో చేరుతున్నాడు. అతనే నాకు అతిపెద్ద ప్రేరణ. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో అతనే నా చీర్‌లీడర్" అని అన్నారు.

# స్కాట్ ఎడ్వర్డ్స్ డబుల్ సెంచరీ

భారత్, శ్రీలంక వేదికగా ఫిబ్రవరి 7, 2026 నుంచి ఐసీసీ మెన్స్ టీ 20 వరల్డ్ కప్ 2026 ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటుండగా, అభిమానులు భారీ స్కోర్లు, మెరుపు బ్యాటింగ్‌ను ఆశిస్తున్నారు. భారత్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లపై దృష్టి ఉన్నప్పటికీ, చిన్న జట్లు కూడా తమ సత్తా చాటాలని చూస్తున్నాయి. అటువంటి జట్లలో ఒకటి నెదర్లాండ్స్, ఇది ప్రపంచ కప్‌లో భారత్ గ్రూప్‌లో ఉంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందే నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ఒక టీ20 మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేసి తన సత్తా చాటాడు. ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఒక స్థానిక టీ20 టోర్నమెంట్, క్లెంజో గ్రూప్ షీల్డ్ టోర్నమెంట్‌లో స్కాట్ ఎడ్వర్డ్స్ బౌండరీలు, సిక్సర్లతో బౌలర్ల మీద విరుచుకుపడ్డాడు. ఆల్టోనా స్పోర్ట్స్ టీ20 ఫస్ట్ 11 తరఫున ఆడిన ఎడ్వర్డ్స్, నాలుగో రౌండ్‌లో విలియమ్స్ ల్యాండింగ్ ఎస్సీ టీ20 జట్టుపై మెరుపు డబుల్ సెంచరీ సాధించాడు. నెదర్లాండ్స్ తరఫున 82 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఎడ్వర్డ్స్, లోకల్ బౌలర్లపై అత్యంత దూకుడుగా దాడి చేశాడు. విలియమ్స్ ల్యాండింగ్ ఎస్సీ టీ20 జట్టుతో జరిగిన ఈ మ్యాచ్‌లో ఎడ్వర్డ్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. ఎడ్వర్డ్స్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. ఈ రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మన్ విలియమ్స్ బౌలర్లపై విరుచుకుపడి, కేవలం 81 బంతుల్లో 229 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతను మొదటి బంతి నుంచి చివరి బంతి వరకు క్రీజులో ఉండి, అజేయంగా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో ఫోర్ల కంటే సిక్సర్లు ఎక్కువ కొట్టడం విశేషం. ఈ మ్యాచులో అతడి స్ట్రైక్ రేట్ 282 కాగా, 23 సిక్సులు, 14 ఫోర్లు బాదాడు. ఇది ఒక స్థానిక టీ20 టోర్నమెంట్‌లో సాధించిన డబుల్ సెంచరీ కాబట్టి, ఈ స్కోరు అధికారిక రికార్డుల్లో లెక్కించబడదు. ఈ డబుల్ సెంచరీ వల్ల టీ20 ప్రపంచ కప్‌లో అతని లేదా అతని జట్టు ప్రదర్శనపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. అయినప్పటికీ 20 ఓవర్ల మ్యాచ్‌లో డబుల్ సెంచరీ చేయడం ద్వారా అతను ఖచ్చితంగా ప్రశంసలు అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఎడ్వర్డ్స్ జట్టు ఆల్టోనా మొత్తం 304 పరుగులు చేసింది. విలియమ్స్ బ్యాటర్లకు ఈ స్కోరు అసాధ్యమని నిరూపితమై, ఆ జట్టు కేవలం 16.5 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌట్ అయింది.




# ముస్తాక్ అలీ ట్రోఫీలో అదరగొట్టిన నితీష్ కుమార్ రెడ్డి




నితీష్ కుమార్ రెడ్డి సంచలనం సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి దుమ్మురేపాడు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ వర్సెస్ మధ్యప్రదేశ్ మధ్య జరిగిన పోరులో కీలకమైన హ్యాట్రిక్ సాధించి ఆంధ్ర జట్టును గెలుపు దిశగా నడిపించాడు. ఆంధ్ర జట్టు కేవలం 112 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించినప్పటికీ.. నితీశ్ కుమార్ రెడ్డి హ్యాట్రిక్ ప్రదర్శనతో మధ్యప్రదేశ్‌ను ఛేజింగ్‌లో ఆదిలోనే దెబ్బతీశాడు.ఆంధ్ర తరఫున ఆడుతున్న నితీశ్ కుమార్ రెడ్డి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లు పడగొట్టి తన తొలి టీ20 హ్యాట్రిక్‌ను నమోదు చేసుకున్నాడు. నితీశ్ కుమార్ రెడ్డి ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు వచ్చి, మధ్యప్రదేశ్ ఇన్నింగ్స్‌లోని మూడో ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా వికెట్లు తీసి ఈ ఘనత సాధించాడు. హర్ష్ గావ్లీని ఔవుట్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. తరువాత బంతికి హర్‌ప్రీత్ సింగ్ భాటియాను కీపర్ క్యాచ్ ద్వారా వెనక్కి పంపాడు. చివరి బంతికి, ఐపీఎల్‌లో ఆర్సీబీ కెప్టెన్‌గా ఉన్న రజత్ పాటిదార్‌ను క్లీన్ బౌల్డ్ చేసి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. నితీశ్ రెడ్డి ఈ ట్రిపుల్ స్ట్రైక్‌తో మధ్యప్రదేశ్ స్కోరు 14/3గా మారింది.నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా రాణించాడు. 112 పరుగుల స్వల్ప స్కోరు వద్ద ఆంధ్ర జట్టు ఆలౌట్ అయినప్పటికీ, నితీశ్ ఆ జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. నితీశ్ 27 బంతుల్లో 25 పరుగులు చేసి, ఆంధ్ర జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి దోహదపడ్డాడు. కాగా నితీశ్ ఈ హ్యాట్రిక్‌కు ముందు, తన టీ20 కెరీర్‌లో 37 మ్యాచ్‌లలో కేవలం 8 వికెట్లు మాత్రమే తీశాడు. 2/17 ఉత్తమ ప్రదర్శనగా ఉంది. ఈ హ్యాట్రిక్‌తో నితీశ్ తన బౌలింగ్ పరాక్రమాన్ని నిరూపించుకున్నాడు.

# మళ్ళీ అదే మిస్టేక్ చేస్తోన్న కాజల్..

హీరోలతో పోల్చుకుంటే హీరోయిన్స్ కి సినీ ఇండస్ట్రీలో లైఫ్ టైం చాలా తక్కువ అనే చెప్పాలి. ముఖ్యంగా హీరోల వయసు 6 పదులు.. కాదు కాదు ఏడు పదుల వయసు దాటినా ఇంకా హీరోలుగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్స్ మాత్రం పెళ్లయిన లేదా వారి సినిమాలు వరుసగా ఫ్లాప్ లైనా సరే ఇక మళ్ళీ వారికి అవకాశాలు రావు అనడంలో సందేహం లేదు. ఇప్పుడు అలాంటి జాబితాలోకి కాజల్ అగర్వాల్ కూడా చేరిపోయింది. ఒకప్పుడు చందమామ, లక్ష్మీ కళ్యాణం, మగధీర వంటి చిత్రాలతో భారీ పాపులారిటీ అందుకున్న ఈ ముద్దుగుమ్మ ఎంతోమంది స్టార్ హీరోల సరసన నటించి మరింత ఇమేజ్ దక్కించుకుంది. సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా చలామణి అయిన కాజల్ అగర్వాల్ సినిమా అవకాశాలు కాస్త తగ్గడంతో తన చిన్ననాటి స్నేహితుడిని ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది. పెళ్లయిన కొంతకాలానికే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఇక వివాహం అనంతరం మళ్లీ కంబ్యాక్ ఇచ్చింది కానీ అనుకున్నంత స్థాయిలో అవకాశాలు రాలేదు. ముఖ్యంగా తెలుగులో అయితే ఈమెను పలకరించే వారే లేరు అనే కామెంట్లు కూడా వ్యక్తమవుతున్నాయి. అలాంటి ఈమెకు ఇప్పుడు తెలుగులో వెబ్ సిరీస్ చేసే అవకాశం వచ్చింది.






# సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రైయిక్స్

## అఖండ-2లో బాలయ్య శివతాండవం

బాలకృష్ణకథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన 'అఖండ' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో అందరికీ తెలిసిందే. అఘోరగా బాలకృష్ణ నటన, తమన్ సంగీతం, బోయపాటి టేకింగ్ సినిమాను విజయ పథంలో నడిపాయి. ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'అఖండ2: తాండవం' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. టిబెట్ సరిహద్దుల్లో మొదలయ్యే కథ ఇది. శత్రుదేశమైన చైనాకు చెందిన ఆర్మీ అధికారులు మన భారతీయుల నమ్మకాల్ని దెబ్బకొట్టాలని కుంభమేళాని లక్ష్యంగా చేసుకుని బయోవార్‌కి దిగుతారు. వాళ్లు తలపెట్టిన కుట్రతో కుంభమేళాలో పవిత్రస్నానం చేసిన చాలామంది కొన్ని నిమిషాల వ్యవధిలోనే అపస్మారక స్థితికి చేరుకుంటుంటారు. అందుకు విరుగుడుగా డీఆర్‌డీవోలో శాస్త్రవేత్తలు యాంటీ డాట్ వాక్సిన్‌ని కనిపెడతారు. అది తెలుసుకున్న శత్రువులు ల్యాబ్‌ని నాశనం చేసి, శాస్త్రవేత్తలందరినీ చంపేస్తారు. ఆ బృందంలో ఉన్న యువ శాస్త్రవేత్త జనని (హర్షాలీ మల్హోత్రా) ఒక్కరే వ్యాక్సిన్‌తో బయటపడుతుంది. అది పసిగట్టిన శత్రవులు ఆమెని వెంటాడతారు. ఆమెని రక్షించేందుకు రుద్ర సికిందర్ అఘోరా (బాలకృష్ణ) రంగంలోకి దిగుతాడు. జనని ఆపదలో ఉన్న విషయం అఘోరాకి ఎలా తెలిసింది? శత్రువుల్ని అఘోరా ఎలా ఎదిరించి, భారతదేశం, సనాతన హైందవ ధర్మం గొప్పతనాన్ని
ఎలా చాటి చెప్పారు? జననికీ, అనంతపురం ఎమ్మెల్యే బాల మురళీకృష్ణ (బాలకృష్ణ)కీ సంబంధం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ఈసారి కథని సరిహద్దులు దాటించారు దర్శకుడు బోయపాటి శ్రీను. అఘోరా పాత్రకు మరింత డోస్ పెంచి బాలకృష్ణతో సర్జికల్ స్ట్రైక్ చేయించారు. సనాతన ధర్మం, భారతీయుల నమ్మకాలు, వేదజ్ఞానాల గొప్పతనాన్ని అఘోరా పాత్రలోని బాలకృష్ణతో చెప్పిస్తూ సినిమాని నడిపించారు. మాస్ హీరోల్ని చూపించడంలో బోయపాటి శైలే వేరు. ఆయనకు బాలకృష్ణ తోడయ్యారంటే ఇక వెనక్కి తిరిగి చూసుకోరు. శివుడు పూనిన అఖండ పాత్ర కావడంతో బోయపాటి శ్రీను తనలోని మాస్ ఎలివేషన్లు మరింత పదునెక్కాయి. అయినా అక్కడ అఖండ పాత్ర కావడంతో నమ్మాల్సిందే అన్నట్టుగా ఉంటాయి ఆ సన్నివేశాలు. ఒకపక్క యాక్షన్... మరోవైపు పదునైన సంభాషణలతో సినిమాని నడిపించిన తీరు మెప్పిస్తుంది. అభిమానులకైతే థియేటర్లలో పూనకాలే. అంచనాలకి ఏమాత్రం తీసిపోకుండా సాగే సినిమా ఇది. అఖండ రీక్యాప్‌తో ఈ సినిమా మొదలవుతుంది. అక్కడి నుంచి టిబెట్ సరిహద్దుల దగ్గర సంఘర్షణ.. దేవుడిపై భారతీయులకు ఉండే నమ్మకంపైన దెబ్బ కొట్టాలని శత్రుదేశమైన చైనా పన్నాగం పన్నడం కోసం ఎలాంటి వ్యూహాల్ని రచించారు అన్నది సినిమాలో కీలకం. దీంతో ఎక్కువశాతం 'అఖండ' టెంప్లేట్‌లోనే సాగుతుంది. తొలి భాగంలో ఫ్యాక్షనిస్టులపై యుద్ధం చేస్తాడు మరో బాలకృష్ణ. ఇందులోనేమో మత్తు మందుల్ని సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాపై సమర శంఖం పూరిస్తాడు. బాలమురళీకృష్ణ పరిచయ సన్నివేశాలు, ఎలివేషన్లు మాస్ ప్రేక్షకులకు పండగే. ఆ తర్వాత సన్నివేశాలే కాస్త సాగదీతగా అనిపిస్తాయి. విరామానికి ముందు ఎపిసోడ్‌తో సినిమా మళ్లీ గాడిలో పడుతుంది. అఘోరా ప్రవేశంతో థియేటర్ దద్దరిల్లిపోతుంది. ప్రథమార్ధంతో పోలిస్తే ద్వితీయార్ధం మరింత హైలైట్. బాలయ్య అసలు సిసలు తాండవం విరామం తర్వాతే మొదలు పెడతాడు. అఘోరా పాత్రలోని రెండు కోణాలూ తెరపై కనిపించి ప్రేక్షకుల్ని అలరిస్తాయి. తాంత్రికుడైన నేత్ర ఎపిసోడ్ మొదలుకొని హనుమాన్, శివుడు ఎపిసోడ్స్ సహా తల్లి సెంటిమెంట్, దేశభక్తి, హైందవధర్మం నేపథ్యం వరకూ దాదాపుగా ప్రతీ సన్నివేశం రోమాంచితమే. ముఖ్యంగా తల్లి దగ్గర సన్నివేశాల్లో మలుపు భక్తిని, భావోద్వేగాల్ని పంచుతుంది. సర్జికల్ స్ట్రైక్ అంటూ సరిహద్దుల్లో శత్రుసైన్యంతో తలపడే సన్నివేశాలు, వేదభూమి అయిన భారతదేశం గొప్పతనం గురించి చెప్పే సన్నివేశాలు సినిమాకి ప్రధానబలం.

# 3 రోజెస్..వెబ్ సీరిస్ రెండో సీజన్ రెడీ

తెలుగు ఓటీటీ 'ఆహా' లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.




# స్టైల్ కా బాప్: అట్లీ+ బన్నీ = అంతకుమించి!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ స్టైలింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. స్టైలిస్ స్టార్ అనే ఇమేజ్ నుంచి ఐకాన్ స్టార్ గా ఎదిగాడు. కానీ బన్నీ స్టైలింగ్ లో మాత్రం ఎలాంటి మార్పులు రాలేదు. స్టైలింగ్ లో న్యూట్రెండ్ ఫాలో అవ్వడం...అందులో ఓ ట్రెండ్ ని సృష్టించడం అతడికే తెలిసిన టెక్నిక్. టాలీవుడ్ లో చాలా మంది హీరో లున్నా రు. రామ్ చరణ్, మహేష్, ఎన్టీఆర్ , ప్రభాస్ ఇలా పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న స్టార్లే వీళ్లంతా. కానీ వాళ్లెవ్వరూ స్టైలింగ్ ను పెద్దగా అనుసరించారు. %ూశ్రీంశీ =ముఃస% - కొడుకు కోసం కేకును తయారు చేసిన యంగ్ హీరో ఎక్కడైనా ఒకేలా: ఆన్ ది స్ర్కీన్ తప్ప ఆఫ్ ది స్ర్కీన్ లో ఆ రకంగా ఉండేందుకు ఆసక్తి చూపించారు. కానీ బన్నీ మాత్రం ఆఫ్ ది స్ర్కీన్ లోనూ స్టైలింగ్ ను అనుసరించడంలో మాస్టర్. తెర ముందు ఎలా కనిపిస్తాడో? తెర వెనుక కూడా అంతే ఫ్యాషన్ తో స్టైలింగ్ ను ఫాలో అవుతాడు. అందుకే స్టైలిష్ స్టార్ అయ్యాడు? అన్నది అంతే వాస్తవం. ప్రస్తుతం అట్లీ దర్శక త్వంలో ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో బన్నీ ఎంత స్టైలిష్ గా కనిపిస్తాడు? అన్న దానిపై చర్చ జరుగుతూనే ఉంది. స్లిమ్ లుక్ లో బన్నీ: ఈ విషయంలో అట్లీ ఎంత మాత్రం రాజీ పడే దర్శకుడు కాదు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే విదేశీ స్టూడియోల్లో బన్నీ స్టైలిష్ లుక్ కి సంబంధించిన ఎన్నో టెస్ట్ లు జరిగాయి. దీని వెనుక ఎంతో మంది డిజైనర్లు పని చేసారు. ఫైనల్ గా ఓ లుక్ డిసైడ్ అయింది. పాత్రకు తగ్గట్టు అట్లీ సంతృప్తి చెందే లుక్ ఒకటి రెడీ అయింది. సినిమాలో ఆ లుక్ ఎలా ఉంటుంది? అన్నది ఆసక్తికరం. తాజాగా బన్నీ పిక్ ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. ఓ సినిమా ప్రమోషన్ లో పాల్గొనడంతో బన్నీ శారీరక కొలతల పరంగా చూస్తే ఇలా కనిపిస్తాడని అంచనా వేయొచ్చు. మునుపటి కంటే స్లిమ్ అయ్యాడు. గ్రే హెయిర్ స్టైల్ లో కనిపిస్తున్నాడు. నెక్ పై డిజైనర్ చైన్ లు ధరించాడు. ఇందు లో స్పష్టంగా అట్లీ డిజైన్ కనిపిస్తుంది. అట్లీ కూడా ఎంతో స్టైలిష్ గా ఉంటాడు. తెర వెనుక హీరో అయినా? స్టైలింగ్ లో అట్లీ ఎక్కడా తగ్గడు. వీలైనంత వరకూ మోడ్రన్ గా కనిపించడానికి ఆసక్తి చూపిస్తాడు. డిజైనర్ దుస్తులు...చైన్ల లు ధరిస్తుంటాడు. తాజాగా బన్నీ లుక్ చూస్తుంటే? అట్లీ టేస్ట్ స్పష్టంగా కనిపిస్తోంది అనొచ్చు.

# వ్యక్తిగత హక్కుల కోసం ఢిల్లీ హైకోర్టులో పవన్ కళ్యాణ్ పిటిషన్

ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. సోషల్ మీడియాలో, ఈ-కామర్స్ వేదికలలో తన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే పోస్టులు వైరల్ అవుతున్నాయని ఆయన ఆరోపించారు. ఆయా పోస్టులను వెంటనే తొలగించేలా ఆదేశించాలని, వాటిని ప్రచారంలో పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ తరపున ఆయన న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. అభ్యంతరకర లింక్ లను కోర్టుకు సమర్పించాలని పవన్ కళ్యాణ్ న్యాయవాదిని ఆదేశించింది. ఇందుకోసం రెండు రోజులు గడువు ఇచ్చింది. పిటిషనర్ కు అభ్యంతరకరమైన లింక్ లను ఏడు రోజుల్లోగా తొలగించాలని సోషల్ మీడియా వేదికలకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.గతంలో ఈ అంశంపైనే పలువురు సినీ ప్రముఖులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో జూనియర్ ఎన్టీఆర్, నాగార్జున, మోహన్ బాబు, మంచు విష్ణు, ఐశ్వర్యారాయ్, అభిషేక్ బచ్చన్, అమితాబ్ బచ్చన్, రజనీకాంత్, శిల్పాశెట్టి, కరణ్ జోహార్, అనిల్ కపూర్ లతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్, క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తదితరులు ఉన్నారు.



# ఇకపై టికెట్ రేట్లు పెంచం..

## నిర్మాతలు, దర్శకులు మా వద్దకు రావొద్దు: మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణలో ఇకపై ఏ సినిమా టికెట్ ధరలు పెంచే ప్రసక్తే లేదని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. 'అఖండ-2' సినిమా టికెట్ల పెంపు వివాదం నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. భవిష్యత్తులో టికెట్ రేట్లు పెంచాలని కోరుతూ నిర్మాతలు, దర్శకులు ఎవరూ తన వద్దకు రావొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.తమది పేదల కోసం పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వమని, సామాన్యుడికి అందుబాటులో ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. "హీరోలకు వందల కోట్ల రూపాయల రెమ్యునరేషన్లు ఇచ్చి, ఆ భారాన్ని పేదలపై మోపడం సరికాదు. టికెట్ ధరలు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడాన్ని అంగీకరించం" అని కోమటిరెడ్డి అన్నారు. సామాన్య కుటుంబం థియేటర్‌కు వెళ్లి సినిమా చూడాలంటే ధరలు అందుబాటులో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈసారి 'అఖండ-2' విషయంలో పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇది పునరావృతం కాదని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం.అంతకుముందు, నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ-2' సినిమా టికెట్ రేట్ల పెంపు, ప్రత్యేక షోలకు అనుమతిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ బెంచ్ రద్దు చేసింది. అయితే, ఈ తీర్పును సవాలు చేయగా, డివిజనల్ బెంచ్ నేడు సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. దీంతో 'అఖండ-2' సినిమాకు పెంచిన టికెట్ ధరలు రాష్ట్రవ్యాప్తంగా యథావిధిగా అమల్లో ఉండనున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి భవిష్యత్ విధానంపై స్పష్టత ఇచ్చారు.